# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం । 31 । మార్చి । 2024 । పేజీలు : 8


## ఈ సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



2 లో

## నేడు కేసీఆర్ జనగామ జిల్లాకు రాక



దేవరుప్పుల మండలంలో ఎండిన పంటలను పరిశీలించనున్న కేసీఆర్

2 లో

## టాటా ఏసీ బోల్తా విద్యార్థులకు గాయాలు



2 లో



# అయోమయం

- హస్తం జోష్...కారు బేజారు...
- కమలం కవ్వింతల షికారు
- గులాబీ కోటరిలో ముదరిన సంక్షోభం
- చెయ్యందించండి.... హస్తం నేతలతో మంతనాలు
- కొనసాగుతున్న హస్తం ఆపరేషన్ ఆకర్ష్
- డబుల్ డిజిట్ లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపి
- అభ్యర్థుల వేటలో బిఆర్ఎస్
- చెదురు తున్న గులాబి గూడు
- ఉశిల్ల పుట్టలో ఊదరగొడుతున్న హస్తం
- ఫలిస్తున్న కమలవ్యూహం
- పడగొడతామన్నందుకే చేర్చుకుంటున్నాంకాంగ్రెస్
- ఉమ్మడి జిల్లాల్లో బిఆర్ఎస్ మొదలవని ప్రచాపర్వం
- తుది వరకు బిచానా సర్దేస్తారాన్న సధిగ్దత
- ఒక్క ఓటమి తో సీన్ రివర్స్

2 లో

# కలగానే మిగులుతున్న గర్మిళ్లపల్లి ఓడేడు మానేరువాగు బ్రిడ్జి

### ఎన్నికల హామీలకే పరిమితం

### ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య

టేకుముట్ల మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి ( కలికోట )- పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు మానేరుపై నిర్మిస్తున్న బ్రిడ్జి కలగానే మిగులుతుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 సంవత్సరంలో స్పీకర్ మధుసూదనా చారి మంథని ఎమ్మెల్యే పుట్ట మధు సుమారు 47 కోట్ల వ్యయంతో అట్టహాసంగా శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని అన్నారు.కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే నాయకుల ఓట్ల హామీ కి మాత్రమే బ్రిడ్జి నిర్మాణం అనే పదాన్ని పరిమితం అవుతుందని, ఎన్నికలు ఐపోగానే గెలిచిన నాయకులు ఈ బ్రిడ్జి నిర్మాణం గురించి ఊసేత్తడం లేదని,,ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి ఐతే రెండు జిల్లాల ప్రజలకు రవాణా సౌకర్యం పెరుగుతుందని, గోదావరిఖని, మంచిర్యాలకు మిగతా 2లో..





## కలగానే మిగులుతున్న గర్మిళ్లపల్లి

# ఓడేడు మానేరువాగు బ్రిడ్జి



మొదటి పేజీ తరువాయి..

దూరం తగ్గుతుందని, అదేవిదంగా ఓడేడు గ్రామ రైతుల వ్యవసాయ భూములు, గీత కార్మికులు నిత్యం మానేరు దాటవలసిన పరిస్థితి ఉందని, వర్షాకాలంలో వాళ్ళు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మానేరు దాటుతున్నారని, నీటి ప్రవాహానికి కొంతమంది గల్లంతు అయ్యి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని ఎమ్మార్పీఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇన్ని అవస్థలుపడుతున్నా సంబంధిత అధికా రులు కాంట్రాక్టర్( గుత్తేదారు ) పట్టించు కోవడం లేదని ఆయన అన్నా రు. ఇప్పటికైనా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టి సారించి గర్మిళ్లపల్లి (కలికోట ) ఓడేడు మానేరు వాగు బ్రిడ్జి నిర్మాణం తొందరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ కోరారు.

## టాటా ఏసీ బోల్తా విద్యార్థులకు గాయాలు



చిట్యాల, మార్చి 30 మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షలు వ్రాసేందుకు వెళ్తున్న టాటా ఏసీ ఆటో అదుపు తప్పి పరీక్ష కేంద్రం వద్ద బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలికలు శనివారం చివరి పరీక్ష సాంఘిక శాస్త్రం రాసేందుకు టాటా ఏసీ వాహనంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రానికి వెళ్తుం డగా పరీక్ష కేంద్ర వద్ద దిగుతున్న క్రమంలో టాటా ఏసీ వాహనం బోల్తా పడి విద్యార్థులు కింద పడిపోయినారు. ఈ ఘటనలో ప్రణీత, హరిణి,గౌతమి, మమత తో పాటు ఉపాధ్యాయురాలు స్వప్న కు స్వల్ప గాయాలు కావడంతో వారికి ప్రాథమిక చికిత్స అందించి అనంతరం పరీక్షలకు వెళ్లారు. సంఘటన స్థలికి ఎస్సై శ్రావణ్ కుమార్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## నేడు కేసీఆర్ జనగామ జిల్లాకు రాక

దేవరుప్పుల మండలంలో ఎండిన పంటలను పరిశీలించనున్న కేసీఆర్

హనుమ కొండ సూర్య ప్రతినిధి, మార్చి 30, మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు(ఆదివారం ) జనగామ జిల్లాలో పర్యటించనున్నారు. కేసీఆర్ ఆదివారం ఉదయం 8 గంటలకు గజ్వేల్ లోని వ్యవక్షేత్రం నుండి బయలు దేరి జనగామ జిల్లా మీదుగా 10.30 నిమిషాలకు దేవరుప్పుల మండలానికి చేరు కుంటారు. దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండ , ధర్మాపురం గ్రామాల్లో ఎండిన పంటలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరిశీలిస్తారని పార్టీ నేతలు తెలిపారు.

# అయోమయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 30 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి జిల్లాల్లో హస్తం అధికార జోష్ తో జోరు మీదుంది.వలసలతో కారు కలవరపెడుతోంది. కమలం వరుస కవ్వింతల షి(కారు) లో ఉంది.పార్లమెంటు ఎన్నికల వేళ రాజకీయ వలసల పర్వం ఊపందుకుంది.జంపింగ్ జపాంగ్ లతో కారు పార్టీ బేజారెత్తిపోతోంది. చేరికల కారణంగా ఏపార్టీ అభ్యర్థులు ఎవరనేది సంధిగ్ధత నెలకొంది.కాంగ్రెస్ బిజెపి పార్టీ లు ఉశిల్ల పుట్ట లాంటి బిఆర్ఎస్ పార్టీ ని లాభీయింగ్ పొగ తో గూలాబి గూడును చెదర గొడుతున్నాయి. డబుల్ డిజిట్ లక్ష్యంగా కాంగ్రెస్ బిజెపి లు బలమైన అభ్యర్థుల కోసం వ్యూహాలు రచిస్తుంటే బిఆర్ ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిఅనంతరం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్, బిజెపి లోకి జంపింగ్ జపాంగ్ లతో వరుస షాక్ కు గురౌతుంది.ఇదే విషయం ఉమ్మడి జిల్లాల్లో చర్చనీయాంశమైంది.వరుస షాక్ లతో గులాబీ పార్టీ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.కాంగ్రెస్ , బిజెపి ల రెండు వైపులా తాకిడి తో గులాబీ రేకులు రాలుతున్నయి.సిట్టింగ్ ఎమ్మెల్యేలతో మొదలుకొని, సీనియర్ నేతల వరకు పార్టీని వీడడడం కలవర పెడుతోంది.టికెట్ ఇచ్చిన అభ్యర్థులు కారు దిగుతున్న నేపథ్యంలో జిల్లాలో లో ఫుల్ స్వింగ్ లో పవర్ పాలిటిక్స్ మొదలయ్యాయి.అధికార పార్టీ ఆహ్వానంతో పాటు,హస్తం పార్టీ నేతలతో బి ఆర్ ఎస్ అసమ్మతి నేతలమంతనాలు, గేట్లు ఎత్తివేత తో ఒక్కొక్కరుగా జారుకుంటు న్నారు.వైనాట్ బెటర్వే అంటూ రాత్రి రాత్రేరూటుమార్చుకుంటున్నారు. కాఫీ తాగినంత ఈజీ గా కండువాలు మార్చేస్తున్నారు.కాస్తోకూస్తో పేరున్న లీడర్, సీనియర్ నాయకులు ఎవరైనా సరే అధికార పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తుంది.. వరుస వలసలతో కాంగ్రెస్ దెబ్బ కు కారు కకావికలం అవుతోంది.కారు పార్టీ సీనియర్ నేతలంతా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు . అసెంబ్లీ ఎన్నికల్లో కారు గ్యారేజ్ కి వెళ్ళింది.పార్లమెంట్ ఎన్నికల్లో ఉన్నవారు కాస్తఉసూరు మంటున్నరు.లిక్కర్ కేసు, ఫోన్ ట్యాపింగ్,భూకబ్జా లు వరుస అరెస్టులు బి ఆర్ ఎస్ పార్టీ ని కలవరపెడుతున్నాయి.వెరసి అక్కడ ఉంటే ఫ్యూచర్ నథింగ్ అంటూ సీనియర్ నాయకులు సైతం పక్క చూపులు చూస్తూ పోటీకి విముఖత చూపుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అందలం ఎక్కి ఓ వెలుగు వెలిగిన నేతలంతా కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు.ప్రాధాన్యత పొందిన వారే పక్కకు జరుగు తున్నారు. అధికారం కోల్పోయి అసలే పుట్టెడు దుఃఖంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్లమెంటు ఎన్నికలనేపథ్యంలో వలసలతో షాక్ కు గురయింది. గులాబీ అధిష్టానం గుక్క తిప్పుకోకుండా అయ్యింది. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతామన్న గులాబీ అధినేత సైలెంట్ అయ్యారు.పదే పదే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామనడమే చేటు జరిగిందని విశ్లేషకులు అంటున్నారు.మొదట ఆయా పార్టీల లోని రెడ్లకు రెడ్ కార్పెట్ వేసిన రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం అనంతరం గాంధీభవన్ గేట్లు ఎత్తివేత తో గులాబీ ఖాళీ అవుతోందని గులాబీ బాస్ కు గుబులు పుట్టిస్తోంది.నీవు నేర్పిన విధ్యయే నీరజాక్ష అంటూ ఎమ్మెల్యేలనుఅధికార కాంగ్రెస్ పార్టీచేరికల పర్వాన్ని కొనసాగిస్తుంది.అసెంబ్లీ తర్వాత వేగంగా మారిన రాజకీయ పరిణామాలతో చేరికలకు లేదు అడ్డు అంటూ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీలలో అసమ్మతి లీడర్లకు ఎరవేసి,గల్లీ నుండి రాష్ట్ర స్థాయి నాయకులను సైతం ఆపరేషన్ హస్తం ద్వారా గూటికి చేర్చుకుంటున్నారు.లోక్ సభ ఎన్నికల వేళ రాత్రి మంతనాలు ఉదయం ఓ పార్టీ పగలు మరో పార్టీ ల తీర్థం లో మునిగి తేలుతున్నారు.వలస పక్షులు బెర్త్ ను కన్ఫాం చేసుకున్నాకే దారి మల్లుతున్నారు.దీనితో పార్టీల అధినేతలను బెంబేలెత్తి స్తున్నారు.నేతల పార్టీ ఫిరాయింపులు పరిపాటిగా మారాయి.కాంగ్రెస్ , బిజెపి లు వరుస చేరికతో తమ సత్తాను చాటేందుకు కృషి చేస్తున్నాయి. గతంలో పిరాయింపు నేతలను పసిగట్టి అభ్యర్థిత్వాలను ఖరారు. చేశాయి.ఈ సారి అంచనాలు తలకిందులు కావడంతో అవతల టికెట్ దక్కించుకున్నాకే ఇవతలికి దూకుతున్నారు.ఓ వెలుగు వెలిగిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల కొరవడంటంతో డైలమా లో పడింది.పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఎవరూ లెక్కచేయకుండా పొలిటికల్ విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు.ఈ పార్టీ ఆపార్టీ అని కాకుండా అందరిది అదేదారి.డబుల్ డిజిట్ లక్ష్యంగా పావులు కదుపుతున్నారు.కాంగ్రెస్ అధిష్టానం సిట్టింగ్ ఎంపిల పై దృష్టి సారించారు.గత ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న బి ఆర్ ఎస్ పార్టీ బలమైన లీడర్ కోసం నియోజకవర్గాలను జల్లెడ పడుతుంది.ఎప్పటినుండో గ్రౌండ్ వర్క్ చేస్తున్న వారు సైతం మాకొద్దు మహా ప్రభో నని అంటున్నారు. పదేళ్ళు బి ఆర్ ఎస్ వలసలను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాలను ఓ ఆట ఆడుకుంది.జాతీయ పార్టీ లను సైతం షేక్ చేసింది.కాని ఒక్క ఓటమి తో సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ రివేంజ్ డ్రామా కు తెరలేపారు.బి ఆర్ ఎస్ విపక్ష హోదాకు ఎసరు పెట్టింది.బి ఆర్ ఎస్ పార్టీ ఫిరాయింపులకు నైతికంగా ప్రశ్నించ లేకుండా పోతుంది.నేతలను కాపాడుకోలేక, మేమున్నామంటూ భరోసా ఇవ్వలేక పోతుంది. కమలం , కాంగ్రెస్ ల రివేంజ్ పొలిట్రిక్స్ తో గులాబీ నలిగిపోతోంది ..2014 లో మొదట అధికారం లోకి రాగానే టిడిపి ని మటుమాయం చేసింది.2018లో సంపూర్ణ మెజారిటీ వచ్చిందని కారు డోర్లు ఓపెన్ చేసి చేరికలకు మళ్ళీ తెరతీసింది.పదేళ్ళు ప్రతిపక్షాలను చెడుగుడు ఆడుకున్న బి ఆర్ ఎస్ తాను తీసిన గోతిలో తానే పడిందని ఎనలిస్టులు అంటున్నారు.బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు ఇప్పటి వరకు ప్రచారాస్త్రాన్ని స్పందించకపోవడం తో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.బిఆర్ ఎస్ పార్టీ లో ఎంపి టికెట్లు తీసుకున్న వారైనా చివరి అంకం వరకు ఉంటారా లేక బిచానా సర్ధేస్తారా అనేది అయోమయం నెలకొంది ఎన్నికల చివరి అంకం వరకు జరుగుతున్న పరిణామాలు ఎటుదారితీస్తాయోనని, ఎవరికి లబ్ది చేకూరునుందోఎటువంటిఫలితాలురానున్నాయోఅంచనాలకు అందలేని పరిస్థితి నెలకొంది.

## ఈ సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 30 మేజర్ న్యూస్: జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ సేవ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. శనివారం ఆయన కోర్టు ప్రాంగణంలో ఈ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు ల స్థితిని కేసు వాయిదా ఏ తేదీన వుందనే సమాచారాన్ని తెలుసుకోవాలని అనుకునే వారు ఈసేవాకేంద్రంలో సంప్రదించాలని జడ్జి అన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ సేవ కేంద్రం కోర్టు న్యాయవాదులకు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జడ్జి తెలిపారు. వివిధ కేసులలో చిక్కుకొని కోర్టుకు హాజరవుతున్న కక్షిదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసినట్టు ఈ సందర్భంగా జడ్జి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి , జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల , ఏ. ఓ. శ్రీమతి అనితవాణి, కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంట్ టికెట్ దొమ్మటి సాంబయ్యకు కేటాయించాలి

### కాంగ్రెస్ , దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుల ఆధ్వర్యంలో ధర్నా



పరకాల, మార్చి 30, సూర్య న్యూస్: వరంగల్ పార్లమెంట్టికెట్ దొమ్మటి సాంబయ్య కే కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక జనాభా అనగా 83 లక్షల జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారని చెప్పారు. ఎక్కువ జనాభా కలిగిన మాదిగ జాతి వారికి కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన దొమ్మటి సాంబయ్యకు వరంగల్ ఎంపి టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మంద రాంచందర్, పసుల రమేష్, ఇనగాల రమేష్, ఒంటేరు రాంమూర్తి, బొమ్మకంటి చంద్రమౌళి, ఏకు రవి కుమార్, గూడెల్లి సదన్ కుమార్, బొచ్చు అనంత్, బొచ్చు రవి, కొక్కిరాల తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, రూరల్, మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య):ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం అని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యల జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రత్తలు నమోదయ్యే అవకాశం ఉందని దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అందులో భాగంగా మునిసిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో అన్ని మునిసిపాలిటీలల్లో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏ.ఎన్.ఎం.లతో సమన్వయం చేసుకుని వడగాల్పులపై ప్రజలకు అవగాహన కల్పించేలా, అలాగే తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వేసవిలో విద్యుత్ అవసరం అధికంగా ఉంటుంది కావున అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే పని వేళల్లో మార్పులు పరిశీలించాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలు, గర్భిణీల సౌలభ్యం కోసం ముందస్తుగా ఓ.ఆర్.ఎస్., సంబందిత ద్రావకాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అన్ని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి ఎలాంటి కొరత లేకుండా ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వడగాల్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా.. అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పటు చేసి నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆటవీశాఖాధికారులను ఆదేశించారు. ప్రత్యేక జాగ్రత్తలతో పశువుల పెంపకాలను చేపట్టేందుకు పశువుల కాపర్లకు తగిన సూచనలను కరపత్రాల రూపంలో గ్రామాల్లో అవగాహన చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఎండతీవ్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని.. పబ్లిక్ గ్యాదరింగ్ ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసుకునేలా మున్సిపల్ కమీషనర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఓఆర్ఎస్ ప్యాకెట్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వడదెబ్బ, అతిసారం లాంటి సమస్యలపై వైద్య ఆరోగ్య సిబ్బంది, అధికారులు వెంటనే స్పందిస్తూ తక్షణ సేవాలందించాలన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీ సీ.ఈ.ఓ రమాదేవి, మహబూబాబాద్,తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింగరావు, సి.పి.ఓ సుబ్బారావు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.పి.ఓ హరిప్రసాద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శాంతకుమారి, డి.పి.ఓ అభిమన్యుడు, విద్యుత్ అధికారి నరేష్, ఆర్.అండ్.బి.ఈఈ తానేశ్వర్ మహబూబాబాద్,గూడూరు అటవీ డివిజనల్ అధికారులు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ఆత్మ రక్షణ శిక్షణతో ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలి

## ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): బాలికలు ఆత్మ రక్షణ శిక్షణతో ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ అన్నారు.బాలికలకు ఆత్మరక్షణ పద్ధతులను అందించేందుకు రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్ష శిక్షణ కార్యక్రమం పేరుతో పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవరి, ఫిబ్రవరి, మార్చి మూడు నెలల పాటు వారానికి మూడు రోజుల చొప్పున వారంలో 3 సెషన్లు, నెలవారీ 12 సెషన్లతో పాటు ఆత్మ రక్షణ తరగతులను నిర్వహించారు.టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా కియో ఏ గ్రేడ్ రెఫరీ,బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ ,జపాన్ డిప్లమా సాధించిన కరాటే శిక్షకుడు రచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలోని 80 మంది బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆకతాయిల ఆగడాల నుంచి బాలికలు తమను తాము రక్షించుకోవడం, శారీరక ధృఢత్వం సాధించడం, మానసికోల్లాసం కలిగించేందుకు ఆత్మరక్షణ విద్య ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అన్నారు. కరాటే నేర్చుకుంటే బాలికల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని,ధైర్యంగా ఆకతాయిల వేధింపులను ఎదుర్కొంటారని ఏదో ఒకరూపంలో వేధింపులకు గురవుతున్న తరుణంలో ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనం కలిగించనుందన్నారు. అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో ప్రతి రంగంలో ముందంజ వేయాలని కోరారు.



సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అనేది బాలికల భద్రత కోసం దాడికి గురయ్యే ప్రమాదాన్ని అధిగమించడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి దోహద పడుతుందని శిక్షకుడు రచ్చ శ్రీనివాస్ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్, కె.సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, జి.సుందర్, కె. మాధవి, టి.మురళి, బి.రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కృష్ణ, రమేష్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి రామాలయానికి భక్తుల కోసంవీల్ చైర్ అందజేసిన

## హోప్ స్టెప్స్ ఫౌండేషన్

మహబూబాబాద్,టౌన్,మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి టెంపుల్ ఈవో రమాదేవి చేతుల మీదుగా శనివారం భద్రాది రామాలయానికి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం వీల్ చైర్ ను ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 120 వీల్ చైర్స్ అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ, వికలాంగుల పట్ల ఫౌండేషన్ వారి సేవలను తెలుసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ సభ్యులు సిలువేరు హరీష్, కుర్రే శ్రీనివాస్, చెరుకుపల్లి రమేష్, విజ్జగిరి రవితేజ మరియు ఆలయ క్యాంపు అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వధువరులను ఆశీర్వదించిన ప్రముఖులు



దుగ్గొండి / నర్సంపేట :మేజర్ న్యూస్ (సూర్య ): దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామానికి చెందిన నాగేల్లి సరోజన –సాంబయ్య గౌడ్ ల కూతురు ఆలేఖ్య గౌడ్ తో పాలకుర్తి కి చెందిన గిలకత్తుల వెంకటేష్ గౌడ్ తో శనివారం వివాహం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మన తెలంగాణా దిన పత్రిక బ్యూరో చీఫ్ కామగోని శ్రీనివాస్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్, వార్త పత్రిక నర్సంపేట ఆర్.సీ. ఇంచార్జి రడం శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో బండి బిక్ష పతి, సాంబరాతి మల్లేశం,బీజేవైఎం రాష్ట్ర నాయకులు సొల్తీ రవి గౌడ్, సొల్తీ సాంబయ్య గౌడ్,గండు రవి గౌడ్, బాల్నే రాజు గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, గండు రవి గౌడ్, గండు విజయ్ గౌడ్, కక్కేర్ల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ 65వ మహాజనసభ సమావేశం

## ఒడిసిఎంఎస్ చైర్మన్ రామ స్వామి నాయక్



ఖానాపూర్ మర్చి 30 సూర్య న్యూస్ : ఖానాపూర్ సొసైటీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఖానాపురం కార్యాలయ ఆవరణంలో 65వ మహాజనసభ సమావేశం నికి గుగులోతు రామ స్వామి నాయక్ అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సమావేశంలో రామస్వామి నాయక్ మాట్లాడుతూ రైతుసేవే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు సంఘ అభివృద్ధిలో మాకు తోడ్పాటు అందిస్తున్న మండల రైతులకు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సీఈవో దేవినేని వేణు కృష్ణ వైస్ చైర్మన్ ,డైరెక్టర్స్ అశోక్ , భాగ్యలక్ష్మి, కుమారస్వామి లక్ష్మణ్ రమేష్ అచ్యుతం, రవీందర్ రావు సిబ్బంది సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

# పీవోలు, ఏపీఓలు ఫార్మ్-12లో సవరణలు చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 30, సూర్య న్యూస్: పి ఓ లు, ఏపీఓ లు ఫార్మ్-12లో సవరణలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 1, 2 లలో పీవోలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఫార్మ్-12 ఫారమ్స్ ను పీవోలు, ఏపీఓలకు జతచేసి ఇచ్చినందున వాటిని సరి చూసుకుని సవరణలు చేసి ఎపిక్ కార్డును జతచేసి రెండు ఆప్షన్స్ లో ఒకటి ఎంచుకొని మొదటి శిక్షణ కార్యక్రమం రోజున తహసిల్దార్ కు అందించాలని కోరారు. శిక్షణలో భాగంగా పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించనున్నారు. శిక్షణ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ప్రొజెక్టర్లు, తదితర అన్ని సదుపాయాలను సమకూర్చాలని తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఏఓ రవీందర్, డీఐఈఓ రాం ప్రసాద్, అన్ని నియోజకవర్గాల నోడల్ అధికారులు, తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్

### శివరామగిరి వార్షికోత్సవాల్లో పాల్గొన్న బలరాం నాయక్



కేసముద్రం,మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): రాములోరి ఆశీర్వాదంతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మహబూబా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించిన సీతా సమేత కోదండరామ స్వామి, రామలింగేశ్వర స్వామి గ్రామ దేవత బొడ్రాయి తల్లి తృతీయ వార్షికోత్సవ వేడుకలకు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బలరాం నాయక్ మాట్లాడు తూ... మహబూ బాద్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలు అష్టైశ్వ ర్యలతో విరజిల్లా లని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,మండల సీనియర్ నాయకులు బండారు దయాకర్,ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, దన్నసరి ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, ఉప్పరపల్లి ఎంపీటీసీ కందాల కృష్ణమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, పోకల శ్రీనివాస్,అధిక విజేందర్,పోమాకుల రమేష్, అడప రమేష్, పరిపూర్ణ చారి,పబ్బతి సారంగం,చాగంటి రాములు, బోడ విక్కి, పలుస వెంకన్న,సూరయ్య, తండ సుమన్,కంకల కొమరయ్య,తండ రాములు,యాదగిరి, ఆవుల బాబు, తండ సంపత్, ఉప్పల య్య, బైరు రాజు,నూకల లింగ స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఏఎస్పీ దంపతులు



మంగపేట, మార్చి 30, సూర్య(మేజర్ న్యూస్): రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని శనివారం ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమార్ చార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి విశిష్టతను ఏ ఎస్పీ దంపతులకు వివరించారు. వారి వెంట మంగపేట ఎస్ ఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.



## శివరామక్షేత్రంలో గోదానం

ఖానాపూర్ మర్చి 30 సూర్య న్యూస్: ధర్మరావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శివరామ క్షేత్రానికి ధర్మరావుపేట గ్రామ భక్తులు బోడ కవిత బాలు నాయక్‌ దంపతులు తమ ఇంట్లో గోమాతకు జన్మించిన లేక దూడను ఈరోజు శివరామ క్షేత్రంలో ఆలయ అర్చకులు కృష్ణా చదుర్వేది ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆ దంపతులుచే గోదానాన్ని స్వీకరించడం జరిగినది అనంతరం ఆ దంపతులు మాట్లాడుతూ ఈ ఆలయ శంకుస్థాపన సమయంలో నేను ఆ భగవంతుని చిన్న కోరిక కోరడం జరిగిందని ఆ కోరిక నెరవేరుతే లేక దూడను ఆలయానికి గోదానం చేస్తానని ఆ భగవంతునికి మొక్కడం జరిగిందన్నారు అందులో భాగంగానే శివరామ క్షేత్రానికి ఆ లేగ దూడను మా కుటుంబ సభ్యులందరం కలిసి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి గోదానం చేయడం జరిగిందని మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వారి పిల్లలు బోడ నవీన్ బోడ శిరీష శివరామక్షేత్ర ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావు తో పాటు ఇతర భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి



మహబూబాబాద్, రూరల్, మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి ఇందిరా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ సందర్శించి మాట్లాడుతూ, వడదెబ్బ లక్షణాలు ముఖ్యంగా తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం,శరీరంలో నీటిని కోల్పోవడం,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరగవచ్చని,తీవ్రమైన వడగాల్పులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, పొలం పనులు వెళ్లేవారు ఉదయం 6 గంటల నుండి 11 గంటల లోపే వెళ్లి రావాలని,తప్పకుండా అందరూ, రుమాల్ గాని, టోపిని, గొడుగు గాని వెంట తీసుకెళ్లాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని ధరించాలని, ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగకూడదని, నీరు మరి ఇతర ద్రవపదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలని, వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశాన్ని తీసుకెళ్లాలని శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు, మజ్జిగ, కొబ్బరినీళ్ల, గ్లూకోజ్ మరియు ఇతర లవణాలు ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలని ప్రథమ చికిత్స చేసి వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరడం జరిగింది. అత్యవసర సేవలకై 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలని, వైద్య సిబ్బంది ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు.ఈరోజు డిప్యూటీ డిఎంహెచ్వో లు,ప్రోగ్రాం ఆఫీసర్స్, మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ తో ఆఫీసర్ తో హీట్ వేవ్ గురించి గురించి జూమ్ మీటింగ్ కూడా తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ హెచ్ ఓ,డాక్టర్ అంబరీష్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్ కె. వి రాజు,పాల్గొన్నారు.

## అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### అక్రమ బెల్ట్ షాపు నిర్వాహకులు ఇద్దరికీ బైండోవర్

### టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్

టేకుమట్ల మార్చి 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విగ్రహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ హెచ్చరించారు . ఈ సందర్భంగా అక్రమ మద్యం విక్రయిస్తున్న రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన మంచాల మల్లయ్య, గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన కటకం శ్రీనివాసు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి టేకు మట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి ముందు బైండోవర్ చేసినట్లు టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ శనివారం తెలిపారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల లోభాగంగా కిరాణా షాపుల లలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహి స్తున్నారని, అట్టి వ్యక్తులు చట్టరీత్యా చర్యలకు బాధ్యులగుదురని, చట్టాన్ని ఉల్లంఘించి, నిబంధనలకు విరుద్ధంగా అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చట్టం పదిలో శిక్షింపబడతారని, గ్రామాలలో నిషేధిత గుడుంబా, గంజాయి లాంటివి క్రయవిక్రయాలు జరిపితే



పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుత వాతావర ణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రజలు, ఆయా పార్టీల ప్రజాప్రతి నిధులు సహకరించాలని ఆయన అన్నారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తుల కదలికలు ఉన్నట్లయితే తక్షణమే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఎస్ ఐ గోగికారి ప్రసాద్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పింగిలి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ చాటెడ్ అకౌంట్ పెళ్లి వేడుకలు



మంగపేట, మార్చి 30, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేటకు చెందిన ప్రముఖ చాటెడ్ అకౌంట్ పయ్యావుల మ ణికంఠ పెళ్లి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం స్వగ్రామం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మర్రిగూడెంకి చెందిన మద్ది వెంకన్న విజయల కుమార్తె జయంతితో పెళ్లి వేడుక జరగగా పలువురు హాజరై మణికంఠ-జయంతి దంపతులను ఆశీర్వదించారు.

# నీటి వనరులను ఉపయోగించుకోండి

## నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించండి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## గిరిజన గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన



గోవిందరావుపేట, మార్చి 30 (మేజర్ న్యూస్ సూర్య) : స్థానిక నీటి వనరులను ఉపయోగించుకొని త్రాగునీటికి సమస్య లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా తీరు పై ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించిన కలెక్టర్ స్థానిక గ్రామ ప్రజలను నీటి సరఫరా జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. శనివారం గోవిందరావుపేట మండలంలోని బుస్సాపూర్, దుబ్బగూడెం, తాతయ్య పల్లి గ్రామాల్లో నీటి సరఫరా స్థితిగతులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామాల్లో పర్యటించి స్థానికులను నీటి సరఫరా తీరును అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది, నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా.. అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా తీరును స్థానికులను అడిగి తెలుసుకొని



నీటి వృధాను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామాలలోని నీటి నిలువలను వృధా చేయకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఏటూరునాగారం మండలం రాంనగర్, వాజేడు మండలంలోని పూసూరు, రామప్ప సరస్సులోని పంపు హౌస్ ల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు



త్రాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారుల అంచనాల ప్రకారం ఇప్పటివరకు ములుగు ప్రాంతంలో ఎలాంటి త్రాగునీటి సమస్య లేదని అయినప్పటికీ ప్రజలు త్రాగు నీటని వృధా చేయరాదని నిత్యవసర అవసరాలకు ముడి నీరును ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామాలలో ఉన్నటువంటి బోర్ వెల్స్ పనితీరును గ్రామాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రస్తుతం ఉన్న నీటి వనరులను ఉపయోగించుకుంటూ, గ్రామాల్లో మరమ్మత్తులలో ఉన్న చేతి పంపులు, బోర్లు, మంచినీటి బావులు, తదితర వాటర్ సప్లై వనరులను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విద్యుత్ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి హజార్ సయ్యద్, గ్రిడ్ అధికారిని సంధ్యారాణి, ఎంపీడీవో జోహార్ రెడ్డి , ఎంపీఓ సాజిదా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని ఏఈకి వినతి

కాటారం, మార్చ్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిదపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలని కాటారం విద్యుత్ శాఖ ఏఈ కి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ మొగిలి రాజ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాల అంగన్వాడి పాఠశాల క్రీడా మైదానంలో రైతులకు సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ కు కంచె కూడా లేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని ఆయన వివరించారు. విద్యార్థులు ఆడుకునే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కు ఉన్నటువంటి స్తంభాలు సైతం శిథిలావస్థకు చేరుకున్నాయనీ పిల్లలతో పాటు ఊరిలోని పశువులు, గొర్రెలు, మేకలు మేతకు ఈ ప్రాంతంలో సంచరిస్తాయని, అనుకోని ప్రమాదం విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ వల్ల జరిగే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ తీగలకు మనుషులు, పశువులు సైతం మృత్యువాత పడ్డాయని, ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని వీలైనంత త్వరగా పాఠశాల నుంచి తొలగించి మరో చోటకు వంద మీటర్ల దూరంలో



విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ను సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని మొగిలి రాజ్ కుమార్ కోరారు.



# హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక రంజాన్ పండుగ

## బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుడిపూడి గోపాల్ రావు

రాయపర్తి మార్చి 30 (మేజర్ న్యూస్ సూర్య): హిందూ ముస్లిం ఐక్యతకు ప్రత్యేక రంజాన్ పండుగని బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు గుడిపూడి గోపాలరావు అన్నారు రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ విందులో జిల్లా నాయకులు గుడిపూడి గోపాలరావు పాల్గొని ముస్లిం సోదరులతో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగలో ఇఫ్తార్ విందు ఎంతో ప్రాముఖ్యమైన అన్నారు హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసి ఉంటారని ఇది ఐక్యత కు ప్రతిక అన్నారు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేసి ఎంతో భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థన నిర్వహిస్తారన్నారు హిందువులు కూడా వారికి సహకరించి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఆకుల సురేందర్ రావు ఎండి నయీమ్ అషరఫ్ కాశినాదం ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీనుబాబు



కాటారం, మార్చ్ 30, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చిదినేపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహోదరుడు, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ప్రజలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలా ధారణ భక్తులతో కలిసి ఆలయ ప్రాంగణం లో ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపిటిసి రవీందర్ రావు, అశోక్ , నాయిని శ్రీనివాస్, రాజిరెడ్డి, వెంకన్న, శ్రీధర్, మధు, పృధ్వి , రాజు ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్,టౌన్,మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల ను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో హరితహారం కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా హరితహారం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధిం చిన లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లక్ష్యాల సాధన కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ హరితహారం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. రోడ్లకిరువైపులా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలను గమనించి, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలలో, గ్రామ పంచాయతీ లలో మొక్కలు నాటుటకు అనువైన స్థలాల ఎంపికలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి.ఈఈ తానేశ్వర్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్, డి.హెచ్.ఎస్.ఓ మరియ డి.పి.ఓ హరిప్రసాద్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ శాంతకుమారి, జిల్లా పంచాయతీ అధికారి అభిమన్యుడు, మహబూబాబాద్ అటవీ డివిజనల్ అధికారి కృష్ణమాచార్య, ఎక్సైజ్ సీఐ.నీరజ తదితరులు పాల్గొన్నారు.



# యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి





### జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి


నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి అన్నారు. మండలంలోని జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణలో తేదీ శనివారం నెహ్రూ యువ కేంద్ర వరంగల్,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ - 2024 కార్యక్రమం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమస్యల పట్ల ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభివృద్ధికి తోడుపాటున అందించాలని పిలుపునిచ్చారు. జాతీయ సాంకేతిక శిక్షణ కళాశాల ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ మనిషి అజ్ఞానం నుండి విజ్ఞానం వైపునకు విజ్ఞానం నుండి శాస్త్ర సాంకేతిక రంగాల వైపు పరిగెడుతున్న క్రమంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని, నూతన ఆవిష్కరణలకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఏం భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు యువత అప్రమత్తంగా ఉండి సరైన సమయంలో స్పందించి, సహాయ చర్యలు చేపట్టడానికి బాధితులకు తోడ్పాటు అందించాలని,



ప్రమాదాలు తలెత్తినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, ప్రోగ్రాం ఆర్గనైజర్లు వెల్దండి సురేష్ , గాలి బిక్షపతి , రాజేందర్, కళాశాల యాజమాన్యంశంకర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పీ.శ్రీనివాస రావు అకాడమీ డీన్ హమీద్ పాషా,సతీష్, వివిధ విభాగ అధిపతులు ,అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు





### ఇంటిదారి పట్టిన విద్యార్థులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 18న పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. నేడు శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. దీంతో విద్యార్థులు చెన్నారావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, అమీనాబాద్ మోడల్ స్కూల్ పదో తరగతి పరీక్ష కేంద్రాల నుండి విద్యార్థులు పరీక్షలు ముగియడంతో ఆనందంతో కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు.

హాస్టల్లలో ఏడాది పాటు చదువుకున్న విద్యార్థులు సంతోషంతో తమ ట్రంక్ పెట్టెలను తీసుకొని ఇంటిదారి పట్టారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

మహబూబాబాద్,టౌన్,మార్చి 30, మేజర్ న్యూస్ (సూర్య): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోఎన్నికల విధులు, పోలింగ్ నాడు అత్యవసర సేవల విధులు నిర్వహించే అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంకల్పించాలనిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి మహబూబాబాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,భారత ఎన్నికల కమిషన్




మార్గదర్శకాలు ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, వీరి కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద తప్పనిసరిగా ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు జిల్లాలో ఎన్నికలు విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందిపేరు,ఎంప్లాయి కోడ్, హోదా, మొబైల్ నెంబర్, ఓటరు వివరాలు, అసెంబ్లీ సెగ్మెంట్ వివరం, ఓటరు జాబితాలో పార్ట్ సీరియల్ నెంబర్, ఓటరు గుర్తింపు కార్డు నెంబర్ మొదలగువివరాలు రూపొందించాలని, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే సదరు ఉద్యోగులందరికీ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే దిశగా అవసరమైన మేర అదనపు ఫారం 12 లు సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతుల నిర్వహించే సమయంలో అవసరమైన మేర కంప్యూటర్లు ఏర్పాటు చేసి ఫారం 12 లు అందజేసి ఉద్యోగి ఆప్షన్ తీసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది సమర్పించిన ఆప్షన్ లో ప్రకారంప ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద తమ ఓటు హక్కు వినియోగించుకోవాలో అనే అంశం ఎస్.ఎం.ఎస్ ద్వారా పంపడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరుగుతుందని దీనికి సంబంధించి



ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసిందని అన్నారు. ప్రతి జిల్లాలో ఉద్యోగుల నుంచి ఫారం 12 తీసుకొని ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారం 12 లు సంబంధిత పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల వద్దకు వెళ్తాయని అన్నారు.ఏప్రిల్ 29 నాటికి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు సమర్పించాల్సి ఉంటుందని, ఫారం 7 ఏ ను సీ.ఈ.ఓ కార్యాలయం ధ్రువీకరించినతర్వాతఏప్రిల్ 30 నుంచి మే 1, 2024 వరకు రిటర్న్ అధికారి స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ లను ప్రింట్ చేయాలని అన్నారు.పార్లమెంట్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో మే 3 న, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలోమే 4 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరించాలని తెలిపారు.పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి ఫారం 12 సమర్పించి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బందికి సైతం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, కేంద్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన రవాణా సేవలు , మీడియా, విద్యుత్, బిఎస్ఎన్ఎల్ పోస్టల్ టెలిగ్రామ్ ఆర్టీసీ అగ్నిమాపక సేవలు ట్రాఫిక్ పోలీస్, మొదలగు అత్యవసర శాఖల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సేవలలో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిటర్నింగ్ అధికారికి ఏప్రిల్ 23 లోపు ఫారం 12డి సమర్పించాలని, సదరు దరఖాస్తులను పరిశీలించి రిటర్నింగ్ అధికారి ఏప్రిల్ 24 నాడు ఆమోదించిన దరఖాస్తులకు ఎస్ఎంఎస్ ద్వారా ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం పై సమాచారం అందిస్తారని, మే 3 నుంచి మే 8 వరకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద వారి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని అన్నారు. 85 సంవత్సరాల పైబడి పూర్తిగా నడవ లేని సీనియర్ సిటిజెన్లకు,నడవ లేని దివ్యాంగులకు, కోవిడ్ పేషెంట్లుకు ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టిందని,ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కోవాలనుకునేవారు ఏప్రిల్ 23 లోపు ఫారం 12 డి సమర్పించాలని అన్నారు.రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అర్హులను ఏప్రిల్ 25 నాటికి ఎంపిక చేస్తారని, ఏ.ఆర్.ఓ లు షెడ్యూల్రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటి వచ్చే షెడ్యూల్ సమాచారం ఓటర్లకు అందించడం జరుగుతుందని అన్నారు. మే 3 నుంచి మే 6 వరకు మొదటి దశ , మే 8న రెండవ దశ ఇంటి వద్ద పోలింగ్ పూర్తి చేయడం జరుగుతుందని, ఇంటి వద్ద పోలింగ్కు వెళ్లే సమయంలో పోలింగ్ సిబ్బంది వీడియో గ్రాఫర్ తప్పనిసరిగా వెళ్తారని, రాజకీయ పార్టీలకు సైతం సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు అలివేలు, నరసింగరావు, పశుసంవర్డక శాఖ అధికారి సుధాకర్, డి.డబ్ల్యుఒ వరలక్ష్మి,ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కంతమహేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి



రాయపర్తి మార్చి 30 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొలను పెల్లి గ్రామంలోని శనివారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కంతమహేశ్వర స్వామి ఉత్సవాలలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఝాన్సీ రెడ్డికి ఆలయ పూజారులు గ్రామ గౌడ కులస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు అనంతరం ఆలయ పూజారులు కంట మహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఝాన్సీ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆ కంట మహేశ్వర స్వామి ని వేడుకున్నట్లు ఆమె తెలిపారు

### కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

మండలంలోని కొలనుపెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 30 మంది కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని పార్టీలోకి వచ్చిన వారందరినీ కాపాడుకుంటానని పార్టీ కార్యకర్తలకు ఎలాంటి లోటు రానివ్వనని అన్నారు పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు కృష్ణారెడ్డి మాచర్ల ప్రభాకర్ నంగునూరు అశోక్ పెండ్లి మహేందర్ రెడ్డి నరసింహారెడ్డి కృష్ణమాచార్యులు చిరంజీవి మచ్చ నీలయ్య ఉల్లెంగుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు





## కక్షపూరితంగానే కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసిన కేంద్రం

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో



పరకాల, మార్చి 30, సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను కేంద్ర ప్రభుత్వం కక్ష పూరితంగా స్తంభింప చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శనివారం పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యా డ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నుండి పాత ఏటిఎం సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంరం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేం దర్ రెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో పంచగిరి జయమ్మ, ఎండి రంజాన్ అలీ, చిన్నాల గోనాథ్, మంద రాంచందర్, కొలుగూరి రాజేశ్వర్ రావు, రాజమౌళి, కృష్ణయ్య, కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, పసుల లావణ్యా రమేష్, రఘుపతి గౌడ్, నల్లెల అనిల్, ఏకు రాజు, పబ్బ శ్రీనివాస్,, పోరండ్ల వేణు, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, బొమ్మకంటి చంద్రమౌళి, తోట రవీందర్, ఎండి జాఫర్, మేరుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# బిజేపికి ఓటు వేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలి

**కాంగ్రెస్ పాలకులను ఓటుతో తరిమి కొట్టాలి**

**ధర్మబద్ధమైనది మోదీ పాలన అవినీతి, దోపిడిమయమైన కాంగ్రెస్ పాలన**

**వరంగల్ పార్లమెంటు స్థానంపై బిజేపి జెండా ఎగుర వేయడం ఖాయం**

**వరంగల్ ఎంపి స్థానాన్ని మోదీకి కానుకగా ఇవ్వాలి**

**బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్**

పరకాల, మార్చి 30, సూర్య న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో బిజేపి కి ఓటు వేసి మోదీ నాయ కత్వాన్ని బలపర్చాలని బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం వరంగల్ నియోజకవ ర్గంలో బూత్ అధ్యక్షులు,బూత్ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజేపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లా డుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కాషా య జెండా ఎగుర వేస్తామ నే నమ్మకం మీ అందరిని చూస్తుంటే కలుగుతుందని చెప్పారు. రేపటి తెలంగాణ భవితను మార్చబోతుంది ఈ గెలుపేనన్నారు. పార్లమెంట్ ఎన్నికలే దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని అన్నారు. ధర్మబద్ధమైనది మోదీ పాలన ,





అవినీతి, దోపిడి మయమైనది కాంగ్రెస్ పాలన అని పేర్కొన్నారు. జాతీయ రహ దారులు, వెలుగుతున్న లైట్లు, ఐదు కేజీల బియ్యం , ఉపాధి హామి పనులు, సి మెంట్ రోడ్లు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన ఘనత కేవలం ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అన్ని కూడా దాదాపు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే నడుస్తున్నాయని చెప్పారు.ఆర్థిక వ్యవస్థ, నేషనల్ హై వేస్, విమానాశ్రయాల నిర్మాణం ఇలా అన్నింట్లోనూ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మన భారత్ ఉందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాల కోసం ఆలోచన చేస్తున్నాయే తప్ప దేశం కోసం, దేశ ప్రజల కోసం కాదని పేర్కొన్నారు. కుంభకోణాల పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా అప్రతిష్టను మూట కట్టుకుందని ె లిపారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటానికి నిలువెత్తు సాక్ష్యం పరకాల అమరధామంఅని అన్నారు. రజాకారుల రూపంలో ఉన్న కాంగ్రెస్పా లకులను ఓటుతో తరిమి కొట్టాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. మన లక్ష్యం ఒక్కటే భారతీయ జనతా పార్టీ జెండా ను వరంగల్ పార్లమెం టులో ఎగుర వేయాలని పిలుపు నిచ్చారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త కు ఉందని తెలిపారు. రేపు మనం గెలవబోయే ఈ స్థానం ప్రజల గెలుపుగా బిజేపి కార్యకర్తల విజయంగా చరిత్రలో నిలుస్తుందని పేర్కొన్నారు. సమావేశం లో మురళధర్ గౌడ్, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, ముల్క ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, కుమారస్వామి , రమేష్, కాచం గురుప్రసాద్, ఆర్పి జయంత్లాల్, మేఘనాథ్, భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, గాజుల నిరంజన్, కుక్కల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేయడం కేంద్రం పిరికిపంద చర్య

**బిజెపికి ఓటమి భయం పట్టుకుంది**

**దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాయడం ఖాయం**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్**

ఆత్మకూర్ మార్చి 30, (సూర్య న్యూస్): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ జాతీయ బ్యాంక్ ఖాతాలు అన్నిటిని ఫ్రీ చేయడం ఓటమి భయంతోనేనని ఆత్మకూర్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు 163 జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమలాపురం రమేష్ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని భయంతోనే మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జాతీయ ఖాతాలను ఫ్రీ జ్ చేసిందని ఆరోపించారు. మోడీ అమిత్ శా కుట్రపూరితంగానే వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కూని చేశారని





ఆయన మండిపడ్డారు. కేంద్రం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కార్యకర్తలు మనోధైర్యంతో తమ సొంత డబ్బులతో కాంగ్రెస్ ఎంపీ సీట్లను గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని కుట్రలు పండిన జూన్ 4వ తేదీన ఇండియా కూటమి కేంద్రంలోఅధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

రాహుల్ గాంధీ జోడోయాత్ర, న్యాయ యాత్రల వల్ల ప్రజా మద్దతు కూడగట్టుకున్నారని అది సహించలేకనే కాంగ్రెస్ ఖాతాలను ఫ్రీజ్ చేశారని అన్నారు ఇప్పటికైనా బ్యాంక్ ఖాతాలను ఫ్రిజ్ నుండి ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు యూత్ కాంగ్రెస్ నాయకులు రణధీర్ రెడ్డి, నాయకులు డీలర్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి అంబటి రాజస్వామి రేవురి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.